18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 4 నవంబర్ 2024
పేజీలు : 8

## రైతులు దళారులను
# నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు జరపాలి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కుల్కచర్లలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 03)ః ప్రభుత్వం సూచించిన నిబంధనలను అనుసరించి రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్మకాలు జరపాలని పరిగి శాసనసభ్యుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. అదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో డీసీఎంఎస్, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కోనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు అనుకూలంగా ఉండేందుకు, అందుబాటులో ఉండేందుకు వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులందరు దళారులకు ఎవరికి కూడా తమ ధాన్యాన్ని ఇవ్వకూడదని, ప్రతి ఒక్కరు మీ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే తమ పంటలను అమ్ముకోవాలన్నారు. రైతులందరికి గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తుందని దళారుల మాటలు నమ్మి ఎవరు కూడ మోసపోవద్దని, తమ పంటను తక్కువ ధరలకు అమ్ముకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్, మండల అధ్యక్షులు ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా యూత్ నాయకులు కుమ్మరి స్వామి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు ఆనందం, రవీందర్, జోగు వెంకటయ్య, కృష్ణారెడ్డి, మహేష్ , నర్సింలు, అంతారం కృష్ణయ్య, వెంకటయ్య, శంకర్ నాయక్, రాము, వినోద్, విష్ణు, శంకర్, గోపాల్, అంగడి రాజు, భరత్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకానికి
# ఆర్‌టీసీ అధికారుల నిర్లక్ష్యం



**మహేశ్వరం డిపోలో ఉన్న ప్రజలకు అందుబాటులో లేని బస్సులు**

మహేశ్వరం,మేజర్‌న్యూస్( నవంబర్ 03):హైదరాబాద్ కు కూత వేటు దూరంలో నియోజకవర్గ కేంద్రంలో ఇక్కడి గ్రామీణ ప్రజలకు మంచి రవాణా సౌకర్యం కలుగుతున్నదని భావించి, డిపో ఏర్పాటుకు స్థలం ఇచ్చి హైదరాబాద్ లోని వివిధ ఆర్ టి సి డిపోల నుండి 80 కి పైగా ఆర్ టి సి రూటులతో పాటు బస్సులను కేటాయించినప్పటికి స్థానికంగా 1 బస్సు దొరకటంగగనం లేదు. పైగా ఒక్కోసారి 2, 3 బస్సులువరుసగా వస్తాయి. మిగతా 2లో

## లోన్ యాప్ నేరగాళ్లతో
# జాగ్రత్తగా ఉండాలి

★ భయం వద్దు - భరోసా ఉంది ★ జి.సుధీర్ బాబు, ఐపీఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్, రాచకొండ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 03)ః లోన్ యాప్ నేరగాళ్లతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. సుదీర్ బాబు, ఐపీఎస్ పేర్కొన్నారు. లోన్ యాప్‌ల పేరుతో సైబర్ నేరస్తులు అమాయక ప్రజలను మోసపరు స్తున్నారు. యాప్‌ను ఇన్‌స్టాల్ చే సుకోవ డంతో, వారి ఫోన్‌లపై నేరగాళ్ల నియంత్రణ కలిగి, వ్యక్తిగత డేటాను దుర్వినియోగం చేస్తారు. చిన్న మొత్తంలో రుణాలు ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా అందించినా, తర్వాత ఆ డేటాను ఉపయోగించి బాధితుల ఫోటోలు మార్ఫింగ్ చేసి, బ్లాక్ మెయిల్ చేస్తారు. రెండు నుంచి అయిదు వేల రూపాయల అప్పు ఇచ్చి, ఆ తర్వాత లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తారు. డబ్బులు చెల్లించకపోతే ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తామని, లేదా పరిచయస్తులకు పంపుతామని బెదిరింపులు చేస్తారు. ఈ బెదిరింపులతో కొందరు బాధితులు ఆర్థికంగా నష్టపోతుండగా, మరికొందరు ఆత్మహత్యలను కూడా చేసుకుంటున్నారని తెలిపారుభయం వద్దు - భరోసా ఉందని లోన్ యాప్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ఇబ్బంది ఎదురైతే, వెంటనే డయల్ -100 లేదా 1930కి కాల్ చేసి సహాయం పొందాలని కమిషనరేట్ ప్రజలకు రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. సుదీర్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వస్తిక్ స్టీల్ పరిశ్రమలో...
# కార్మికుల ఆరోగ్యం మురుగుపాలు...



కార్మికులు ఉండే చోట మురికి గుంత

కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 03) : పొట్ట కూటి కోసం కార్మికులు రాష్ట్రం కానీ రాష్ట్రం వస్తే.. అదునుగా భావించే పరిశ్రమ యజమాన్యులు వారిని గోడ్డు చాకిరి చేయించడంతో పాటు వారికి కనీస వసతి కూడ కల్పించడం లేదు. అంతే కాకుండా వారీ ఆరోగ్యం దృష్ట్యా కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న ఆరోపనలు ఉన్నా కంపేని కొందుర్గు మండల కేంద్రం శివారులోని స్వస్తిక్ స్టీల్ పరిశ్రమలో నెలకొంది. ఇక్కడి పరిశ్రమలో పనిచేయడానికి వివిధ రాష్ట్రాల నుంచి కార్మికులు వస్తే వారిని ఒక్క గదిలో 8 నుంచి 12 మంది వరకు ఉంచుతూ కనీసం మౌళిక వసతులు కూడ కల్పించడం లేదని ఆరోపన ఉంది. అంతే కాకుండా కార్మికుల నివాస గృహం వద్ద పెద్ద మురుగు కాలువ, మురుగు గుంత ఉన్నప్పటికి కార్మికులు అక్కడే నివాసం ఉంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో కార్మికులు సతమతమవుతున్న పరిశ్రమ యజమాన్యం కానీ, కార్మిక సంఘాల నాయకులు కానీ పట్టించుకోకపోవడంతో కార్మికులు మాకు దిక్కే లేదంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాది కోసం జీవితం చేత పట్టుకుని వచ్చిన కార్మికులతో వెట్టిచాకి చేయిస్తున్నారు. కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడానికి సౌకర్యాల లేక పోవడంతో కార్మికుల ఇబ్బందులు పడుతున్నారు.




స్వస్తిక్ స్టీల్ పరిశ్రమ

### ఇరుకు గదుల్లో మగ్గుతున్న కార్మికులు

**కార్మికుల సమస్యలు పరిష్కరించండి**

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దల జంగయ్య



పరిశ్రమ యజమాన్యం స్పందించి కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంతో పాటు వారికి కనీస మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొందుర్గు మండల ఇంచార్జి బుద్దల జంగయ్య డిమాండ్ చేశారు. పరిశ్రమల వద్ద ఉండే కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. ఇప్పటికైనా స్వస్తిక్ యజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కారించాలని పేర్కొన్నారు.

## మహాలక్ష్మి పథకానికి

# ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం



తీవ్ర ఇబ్బంది పడిన ఆర్ టీ సీ డిపో అధికారులు పట్టించుకొవటంలేదు ఇంత క్రితం మహేశ్వరం నుండి

చార్మినార్,ఉమెన్స్ కాలేజ్ , అఫ్జల్‌గంజ్, సికింద్రాబాద్, జె బి ఎస్, మియాపూర్ ల నుండి నేరుగా నడించిన బస్సు లను మహేశ్వరం వచ్చిన తరువాత బస్సు మార్గం ఆనవాలు లేకుండా చేశారు. దీని వల్ల మహేశ్వరం రూటులో రోజు ప్రయాణించే హార్డ్ వేర్ పార్క్ ,

ఫ్యాబ్ సిటీ, మహేశ్వరం ఎలక్ట్రానిక్ సిటీ , కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు,రైతులు నిత్యం ఇబ్బందిని ఎదుర్కొంటు ప్రత్యామయ మార్గాలలో పోయి వస్తున్నారు. ఈ డిపో బస్సులు సిటీ కి నడిపిన ఐ ఎస్ సదన్, చార్మినార్ ల వరకే పరిమితం చేయటం వల్ల సిటీ లోపలి నుండి పై ప్రాంతాలకు చేరి ఈ బస్సులు

అందు కోవాలంటే 1 బస్సు ఉండటం లేదు

పైగా మహేశ్వరం – ఉమెన్స్ కాలేజ్ పోవాలన్న 100 పైగా అవుతుంది . బస్సులు మారటం వల్ల కిరాయి 2,3 రెట్లు పెరుగుతుంది తీవ్ర అసౌకర్యంగా ఉంది. ఆర్ టి సి డిపో ఏర్పాటు చేసినా ఇక్కడి ప్రజల అవసరాలను పరిగణ లోకి తీసుకోకపోగా 81 రుటు బస్సులను ఒక్కొక్క

టిగా రద్దు చేసి, చివరికి 40 రుటు బస్సుల తో బస్సులు నడిపినా, మహేశ్వరం గ్రామానికీ, మండలానికి ఏమాత్రం ఉపయోగపడటంలేదనీ గతంలో ప్రస్తుత డి ఎం లు 40 బస్సులు నడిచింద లేదా అని చుస్తున్నారు తప్పా స్థలం ఇచ్చీ డిపో ఏర్పాటు చేసిన మహేశ్వరం గ్రామం, మండలం వారికి చుక్కలు చూపుతున్నారు ఇతర – డిపోలైన ఇబ్రహీంపట్నం, రాణిగంజ్, రాజేంద్రనగర్, హయత్‌నగర్ డిపోలు నగరంలో ని అన్ని ప్రాంతాలకు బస్సు లు నడిపినట్లుగానే మహేశ్వరం , మరి మండల గ్రామాల నుండి నగరంలోని వివిధ మార్కెట్లు, ప్రధాన ప్రాంతాలకు నేరుగా ప్రతి 30 నిలకు 1 ట్రిప్ ను

నడపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు షాద్‌నగర్ నుండి మహేశ్వరానికి 30 ఏళ్ళు 3 ట్రిప్ లతో నడిచిన బస్సు ఇప్పుడు రద్దు చెయ్యడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బంధులు పడుతూ ఆటోలో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు ఇప్పటికైనా ఆర్‌టీసీ అధికారులు స్పందించి బస్సు సర్వీసును పునరుద్ధించాలని కోరుచున్నారు. 458 రూటులో నాగారం నుండి మన్నసపల్లి వరకు, పాలమకుల్ నుండి కొత్తూర్ వరకు సబర్బన్ బస్సులు నడపాలని ఈ ప్రాంత ప్రజలు కోరుచున్నారు.

**మొదటిపేజీ తరువాయి...** మహేశ్వరం గ్రామం మాత్రమే కాదు, మోడల్ స్కూల్ ,పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల

డిపో చుట్టుప్రక్కల చదువుకునే 1500 విద్యార్థుల కోసం

1 బస్సును వేయరు. కనీసం ఆర్ టీ సీ డిపోకు పోవాలన్న బస్సు దొరకదు. ఉదయం, సాయంత్రం కాదు మధ్యాహ్నం కూడ బస్సుల ఎదురు చూపులతో 1 రోజు

గడుస్తుంది. బస్సు నిరీక్షణ తో ఇక్కడి ప్రజలు రోజు తమ విలువైన ఎంతో సమయాన్ని నిరీక్షణ కొరకు సరిపోతుంది

పైగా హైదరాబాద్ లోని వివిధ డిపోల ద్వారా 30నీ? 1బస్సు నడిచే మహేశ్వరం నియోజకవర్గ కేంద్రానికి ప్రస్తుతం 1బస్సు పూర్తిగా నడపటం లేదు, దింతో నగరంలో పని చేసే కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు, కంపనీలలో పనిచేసే వారు, రైతులు పోరులు

## చేపల వేటకు వెళ్ళి వ్యక్తి మృతి



నందిగామ, మేజర్ న్యూస్ ( నవంబర్ 03): నందిగామ మండలం జంగోనిగూడ గ్రామంలో చేపల వేటకు వెళ్ళి వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. నందిగామ సి.ఐ ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు జంగోనిగూడ గ్రామానికి చెందిన జంగ జంగయ్య (42) శనివారం గ్రామసమీపంలోని చెరువులో చేపలవేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందినట్లు సి.ఐ తెలిపారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఆదివారం ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్థుల సహాయంతో జంగయ్య మృతదేహాన్ని బయటకు తీసినట్లు వివరించారు. మృతుడి భార్య బాలమని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ ప్రసాద్ వివరించారు.

## ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, డాక్టర్ ఏర్పుల సంజీవ్ కుమార్, మంథని శివ యాదవ్‌లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకందే విధంగా చూడాలని ఎమ్మెల్యే సూచించినట్లు నాయకులు తెలిపారు. – మేజర్ న్యూస్, మంచాల

# సమసమాజ నిర్మాణం కోసమే కులగణన కేఎల్‌ఆర్



### బీసీలు ఏయే రంగాల్లో వెనకబడ్డారో గుర్తించి న్యాయం చేస్తాం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 03):బీసీలను రాజకీయాలు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సామాజిక, ఆర్థిక కుల గణన చేపట్టిందన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఆదివారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ. ఈనెల 6 నుంచి చేపట్టబోయే కుల గణన సర్వేకు కాంగ్రెస్ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని కిచ్చన్న తెలిపారు. వెనుకబడిన కులాల వారు ఏ స్థితిగతుల్లో ఉన్నారు,ఎస్సీ ఎస్టీలనూ ఆర్థిక, సామాజిక రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కుల గణన సర్వే ఉపయోగపడుతుందని లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా కాంగ్రెస్ నాయకత్వం సమసమాజ నిర్మాణం కోసం పని చేస్తుందని కేఎల్‌ఆర్ గుర్తు చేశారు. విపక్షాలు ప్రజల్లో అపోహాలు సృష్టించేందుకు కుట్ర చేస్తున్నాయని కేఎల్‌ఆర్ మండిపడ్డారు. బడుగు బలహీన వర్గాలను బలోపేతం చేస్తాం అని సూచించారు.

## శివుని అనుగ్రహంతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి

★కాశి విశ్వనాథ స్వామి సన్నిధిలో వై అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 03):శివుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సెక్రెటరీ యేలిమేటి అమరేందర్ రెడ్డి కోరుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి, కొత్తపేట,వెంకటాపూర్ గ్రామ సరిహద్దుల్లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాశి విశ్వనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు వై అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అమరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సెల్వేరి సాంబశివ, ఉపాధ్యక్షులు జిట్టా రాజు, తోట్ల శ్రీనివాస్, కోలేటి నరసింహారావు, కొమ్ము మల్లేష్, కిరణ్ కుమార్, దేవేందర్, శంకర్, ఆలయ పూజారి సంజీవ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పార్థీవ దేహానికీ నివాళులు అర్పించిన పామెన భీమ్ భారత్



షాబాద్ షాబాద్ న్యూస్ ( నవంబర్ 03 ) :షాబాద్ మండలం తిమ్మారెడ్డి గూడ మాజీ సర్పంచ్ మద్దూరి శకుంతల పాండు గారి అమ్మగారు మద్దూరు పోచమ్మ నిన్న మరణించగా వారి పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న టీ పి సి సి కార్యదర్శులు సురేందర్ రెడ్డి, శాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు , చెన్నయ్య , జిల్లా సెక్రటరీ భార్గవ్ ,మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి అస్మాత్ పాషా, పంతులు , మాధవరెడ్డి, సంతోష్ రెడ్డి, నారాయణ, మల్లారెడ్డిగూడెం మాజీ సర్పంచ్ జంగయ్య, రుద్రారం గ్రామ అధ్యక్షుడు కావలి మాణిక్యం, తిరుమలాపూర్ శ్రీరామ్ రెడ్డి, తమ్ములు రవీందర్ , శ్రీరామ్ రెడ్డి , బందయ్య మన్మారి మాజీ సర్పంచ్ సత్యనారాయణ ,తాళ్లపల్లి మాణిక్యం గౌడ్, తాళ్లపల్లి బాలరాజ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పహిల్వాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 3) : కాంగ్రెస్ యువనాయకుడు పహల్మాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలంగాణ మైనారిటి ఫైనాన్స్‌కార్పోరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ తెలిపారు. ఆదివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో పహల్మాన్‌కు శాలువ కప్పి పూల మాలతో సన్మానించి కేక్ కట్‌చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మహమ్మద్ ఇబ్రహిమ్, బాల్‌రాజ్‌గౌడ్, చెన్నయ్య, పురుషోత్తమ్‌రెడ్డి, కదీర్, మంత్రి మల్లేష్, రఘు, తదిరులు పాల్గోన్నారు.

# కుల గణనలో లంబాడిల మాతృభాష గోర్ బోలి అని వ్రాయాలి

● బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు

పాత్లావత్ గట్ట్యా నాయక్

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): రాష్ట్ర ప్రభుత్వం రాష్టం లో ఈ నేల 6 నుండి కులగణన చేస్తుంది అందులో భాగంగా రాష్టం లో ఉన్న లంబాడి సోదరులు తండా లలో ప్రభుత్వ అధికారులు మన ఇంటికి వచ్చినప్పుడు మన క్యాస్ట్ దగ్గర ఎస్టీ లంబాడి అని చెప్పి వ్రాయించాలి మాతృభాష దగ్గర గోర్ బోలి అని వ్రాయించుకోవాలి అప్పుడే మన భాష ను రాజ్యాంగం లోని 8 వ షెడ్యూల్ లో చేర్చాలని దేశం లో గోర్ బంజారా సోదరులు అందరు కలసి పోరాటం చేస్తున్నాముఅన్నారు. మాతృభాష గోర్ బోలి అని కులగణనలో వ్రాస్తే గోర్ బోలి ని 8వ షెడ్యూల్ లో చేర్చడానికి సులువుగా అవుతుంది అని అన్నారు. తండా లలో కుల గణన చెయ్యడానికి వెళ్లే ప్రభుత్వ అధికారులు క్యాస్ట్ కాలం లో ఎస్టి



లంబాడి అని మాతృభాష గోర్ బోలి అని వ్రాసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, బీవీఎం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్ పాల్గొన్నారు.

## సంతోష భరితంగా

# కార్తీక వన భోజనాలు

### ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(నవంబర్,3):సంతోష భరితంగా ఆర్యవైశ్యులు కార్తీక వన భోజన కార్యక్రమం నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం ఆర్ ఎల్ నగర్ వారి ఆధ్వర్యంలో యంనం పేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి,గోదా సమేత రంగనాథ స్వామి దేవాలయం వద్ద కార్తీక వనభోజనాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి హాజరై మాట్లాడుతూ... ఆర్య వైశ్యులు సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక విలువ నివ్వడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు కార్యదర్శులు కూడా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని సంతో షభరితంగా నిర్వహించారు. సుమారు 300 మంది ఆర్యవైశ్య సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఉత్సాహభరితంగా ఈ వేడుకను జరుపుకున్నారు.



## దాతలు ఇచ్చిన సహకారం మరువలేనిది

● కీసర సిఐ వెంకటయ్య ● సిసి కెమెరాల మరమ్మత్తులకు రూ. లు 75 వేల చెక్కును అందజేసిన సాయి రామ్ పౌల్ట్రీ ఇండస్ట్రీస్




కీసర,మేజర్ న్యూస్ (నవంబర్,03):సీసీ కెమెరాల మరమ్మత్తుల నిమిత్తం దాతలు అందించిన సహకారం మరువ లేనిదని కీసర సిఐ వెంకటయ్య పేర్కొన్నారు. కీసర గ్రామానికి చెందిన నూకలగూడెం సత్తి రెడ్డి ,నూకలగూడెం చిన్నప్ రెడ్డి శ్రీ సాయి రామ్ పౌల్ట్రీ ఇండస్ట్రీస్ అండ్ ఎస్ ఎల్ ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ కీసరలో ఉన్న 95 కెమెరాల మరమ్మతు పనుల నిమిత్తం స్వచ్ఛందంగా 75 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ప్రజల భద్రత దృష్ట్యా మరి కొంత మంది సహకారం అవసరం ఉన్నందున తమ వంతు సహాయము గా దాతలు ముందుకు రాగలరని సీఐ వెంకటయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో యువత ఎదగాలి: చైర్మన్ చంద్రారెడ్డి



కీసర,మేజర్ న్యూస్ (నవంబరు, 03): స్వయం ఉపాధితో యువత ఎదగాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సిదార్ధ నగర్‌లో కొత్త ఓషియన్ టీ స్టాల్‌ను చంద్రా రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్,దమ్మాయి గూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట దేవస్థానంలో ఆన్లైన్ ద్వారా అభిషేకములు, ప్రత్యేక దర్శనం టికెట్లు...

### చైర్మన్ నాగలింగం శర్మ

కీసర, నవంబర్ 03,కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారము, సోమవారము, కార్తీక పౌర్ణమి రోజున ఆన్లైన్ ద్వారా అభిషేకములు మరియు ప్రత్యేక దర్శనం టికెట్లు లభిస్తాయని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ తెలిపారు. హెచ్ టి టి పి ఎస్ ://కీసరగుట్ట.జిఓవి.ఇన్ తెలంగాణ ఈ వెబ్ సైట్ ద్వారా పొందవచ్చునని పేర్కొన్నారు.



## బంగారు మైసమ్మ ఆలయం వద్ద...

# నల్లా లీకేజీ సమస్యకు పరిష్కారం



కీసర,మేజర్ న్యూస్(నవంవర్,3):

కీసర బంగారం మైసమ్మ ఆలయం వద్ద నెలలుగా ఉన్న నల్లా లీకేజీ సమస్యపై ఆలయ చైర్మన్ తుడుం యాదగిరి, జనరల్ సెక్రెటరీ కుంటోల్ల సత్యనారాయణ దృష్టి పెట్టి, రిపేరు పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు తుడుం శ్రీనివాస్, మొరుగు మహేష్ కుమార్, మొరుగు నవీన్ కుమార్, సుమన్ బన్నీ, శీలం నర్సింగ్ రావు, పూండ్రు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శుభ కార్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




శుభ కార్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, నవంబరు 3 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని తుంకి మెట్ల గ్రామంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బల్ల రాజుగౌడ్ సోదరుడు శ్రీనివాస్‌గౌడ్ కూతురు జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యనాయక్, సీనియర్ నాయకులు మల్లి కార్జున్, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, వెంకటయ్య, అంజి తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 3): ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొడంగల్‌లో జరిగింది. కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు..కొడంగల్ పట్టణంలోని కలాల్ వాడికి చెందిన చాకలి పార్వతమ్మకు నలుగురు సంతానం. అందులో పెద్ద కుమారుడు ప్రసాద్ (43) మొదటి భార్య లలిత 13 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. 11 సంవత్సరాల క్రితం కర్నాటక రాష్ట్రం సేడం తాలూకా అడికే గ్రామానికి చెందిన సురేఖతో రెండో వివాహం చేసుకోగా సంవత్సరం క్రితం ఓ కుమారుడు జన్మించాడు.

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య సురేఖ తల్లిగారి గ్రామం అడికేలో ఉంటుంది. ప్రసాద్ గత నెల 31న భార్యను చూసేందుకు అడికే గ్రామానికి వెళ్లి తిరిగి కొడంగల్‌కు వచ్చాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి జీవితంపై విరక్తి చెందిన ప్రసాద్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడ్డు. ఈ సంఘటనపై మృతుడి తల్లి పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దోమ రైతువేదికలో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు సమగ్ర కుటుంబ శిక్షణ

● దోమ ఎంపీడీఓ మహేశ్ బాబు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర కుటుంబ) సర్వే పై దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు ఎంపీడీఓ మహేశ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మధ్యాహ్నము 2 గంటలకు ఏర్పాటు చేస్తున్నామని, మండలంలోని 94 మంది ఎన్యూమరేటర్లు, 9 మంది సూపర్వైజర్లు, రిజర్వ్ ఎన్యూమరేటర్లు 10 మంది, ఇద్దరు రిజర్వ్ సూపర్వైజర్లు సకాలంలో హజరు కావలి అన్నారు. శిక్షణలో భాగంగా ఇంటింటి సర్వేను ఏ విధంగా చేయాలో అవగాహణ కల్పించడం జరుగుతుందన్నారు. సర్వేను పకడ్బందీగా చేసేలా ప్రతి ఎన్యూమరేటర్, సూపర్వైజర్ కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

# సర్పంపల్లి ప్రాజెక్టులో వ్యక్తి మృతి




మృతి చెందిన వ్యక్తి.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): వికారాబాద్ జిల్లా గొట్టిముక్ల పరిధిలో ఉన్న సర్పంపల్లి ప్రాజెక్టులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బొంరాస్ పేట మండలం మద్దుల పల్లి తండాకు చెందిన నలుగురు వ్యక్తులు చేపల వేట కోసం సర్పంపల్లి ప్రాజెక్టుకు వచ్చారు. వారు చేపలు పట్టేందుకు చెరువు తూమ్ లోకి వరసగా ఒక్కొక్కరు వెళ్ళారు. ఐతే తూం నుంచి నీరు అధికంగా వస్తుంది. తూమ్ లోపలికి వెళ్ళిన 3 మళ్ళీ రిటర్న్ రాగ ఒక్కరూ మాత్రం రాలేదని స్థానికులు తెలిపారు. తూమ్‌లో చిక్కుకొని రెడ్యా నాయక్ మృతి చెందినట్లు తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 03) : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పిసి తండా గ్రామానికి ఎంపీ నిధుల నుండి రూ. 1లక్ష విలువ గల 28 వీధి దీపాలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కొంగర విష్ణువర్ధన్ రెడ్డి వీధి దీపాలను గ్రామస్థులకు అందజేసి వెలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చొరవతో మండలానికి ఎంపీ నిధుల నుండి రూ. 27లక్షలు విలువ గల 756 వీధి దీపాలు మంజూరయ్యాయని తెలిపారు. మండల ప్రజల తరుపున స్థానిక ఎమ్మెల్యే కు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలోనే గ్రామాల్లోని ప్రజల అవసరాలను గుర్తించి అన్ని విధాలుగా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు మోహన్ నాయక్, రాజు నాయక్, నాయకులు ధర్మా నాయక్, గుడిమల్ల చంద్రయ్య, మెగావత్ లక్ష్మా నాయక్, గ్రామస్థులు జీవ్లా నాయక్, రగు నాయక్, శంకర్ కిషన్, జవహర్‌లాల్, సాగర్, శ్రీనివాస్, రాజు, బిచ్చా, ఎండీ అషు తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): మధుర స్మృతులు అలనాటి..జ్ఞాపకాలు విద్యార్థి దశలో చేసిన అల్లరి... గురువులను ఆటపట్టించిన తీరు...ఆపూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా రోజంతా గడిపారు. కందుకూరు మండలం పులిమామిడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరానికి చెందిన 10 వ తరగతి విద్యార్థులు 20 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం మయూరి రిసార్ట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు పలకరించుకుంటూ.. గతంలో వారు చేసిన చిలిపి చేష్టలను అల్లరిపనులను గుర్తుకు తెచ్చుకుంటు మధురానుభూతిని పొందారు. కొంత మంది విద్యార్థులు వారి ఎదుగుదలకు కారణమైనా గురువులను గుర్తు చేసుకున్నారు. "పంచుతూ పోతే తరిగేది ధనం పెరిగేది విద్యఅని అలాంటి విద్యను ఎంత మందికి పంచితే అంత గొప్ప" అని కొందరు గురువులు మాట్లాడారు. కొంత మంది విద్యార్థులు ఒకరికొకరు గుర్తు పట్టలేక అలాగే ఉండి పోయి కొన్ని క్షణాల అనంతరం గుర్తుకు వచ్చిన తర్వాత ఆలింగనం చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. కుటుంబాల గురించి కష్టసుఖాల గురించి సంతోషాలు చర్చించుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి సమ్మేళనంలో తమ భావాలను వ్యక్త పరిచారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు

# టీడీపీకి పూర్వవైభవం తెస్తాం

**-గ్రామస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేస్తాం**

**-టీడీపీ పార్లమెంట్ కన్వీనర్ కట్టా వెంకటేశ్‌గౌడ్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 3) ఃగ్రామస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేసి పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని టీడీపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా వెంకటేశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం చేవెళ్లలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేయాలని సూచించారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ నుంచి అన్ని గ్రామాల్లో సర్పంచులను నిలబెడుతామని, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేస్తారని తెలిపారు. తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు 15రోజులకు ఒక్కసారి తెలంగాణకు రానున్నారని తెలిపారు. కష్టపడ్డవారిని టీడీపీ గుర్తిస్తుందని, తాను కూడా కిందిస్థాయి నుంచి వచ్చానని, పార్టీ గుర్తించి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. తెలంగాణలో చేవెళ్ల పార్లమెంట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతామన్నారు. త్వరలో పార్లమెంట్‌స్థాయి విస్తృతస్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కాసుల సుభాన్‌గౌడ్, మల్లారెడ్డి, మాణిక్యం, రాఘవులు, యాదయ్యగౌడ్, కె.రాజుగౌడ్, మహిపాల్, అరుణ్‌కుమార్, అశోక్‌గౌడ్, కృష్ణయాదవ్, నాగరాజు, నరేందర్, దయానంద్‌గౌడ్, మల్లిఖార్జున్, తమోదన్‌రావు తదితరులు ఉన్నారు.

# జెన్నాయి గూడ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

**10 లక్షల మున్సిపల్ నిధులతో జన్నాయి గుడి వద్ద సంపు ఏర్పాటు**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు03): జెన్నాయి గూడ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం అని మున్సిపల్ చైర్మన్ బరికల హేమలత రాజు గౌడ్ అన్నారు.ఆదివారం తుక్కుగూడ మున్సిపల్ రావిల అనుబంధగ్రామైన జెన్నాయిగూడ దేవాలయం వద్ద మున్సిపల్ నిధులతో చేపడుతున్న సంపు పనులను పరిశీలించారు.జెన్నాయి గూడ వద్ద 50 వేల లీటర్లు 10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సంపు పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ ....జెన్నాయి గూడ అభివృద్ధికి సమిష్టి కలిసి పని చేద్దామని అలాగే దేవాలయానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు అన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్ గౌడ్, బోధ యాదగిరి రెడ్డి, రాజమోని రాజు, నాయకులు జాపాల సుధాకర్ , మహేందర్, శివయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని క్రీడాకారులు మట్టిలోని మాణిక్యాలు

**- గ్రామాల్లోనీ యువతకు ప్రతిభ ఉంటుంది కానీ పట్టించుకునే వారు ఉండరు.....**

**- క్రీడాకారులకు అండగా ఉంటా:.. క్రాంతి కుమార్**



మొయినాబాద్ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ఎదుగుదలకు తమ వంతుగా పూర్తి సహకారం అందజేస్తామని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాలా గుత్తా తండ్రి క్రాంతికుమార్ పేర్కొన్నారు.
ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాల గుత్తా తన అకాడమీ స్థాపించి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన మెగా టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన చేగూరి మహారాజ్ గౌడ్, పడమటి జనార్దన్ రెడ్డిలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువతలో ప్రతి దాగి ఉంటుంది కానీ వారిని పట్టించుకునే వారు లేక వారిలోని ప్రతిభ వారిలోనే కనుమరుగైతుందని అన్నారు గ్రామాల్లోని క్రీడాకారులు మట్టిలోని మాణిక్యం లాంటివారు అని ఆయన అన్నారు క్రీడాకారులకు మరింత నైపుణ్యం అందించేందుకు జ్వాల గుత్తా అకాడమీ స్థాపించామని తెలిపారు అనేకమంది క్రీడాకారులను ఇక్కడ తీర్చిదిద్దడం జరుగుతుందని వివరించారు. అకాడమిలో పూర్తి నైపుణ్యం కలిగి నిష్ణులైన అనేకమంది కోచ్ లు అందుబాటులో ఉన్నారని వారిని సద్వినియోగం చేసుకొని క్రీడాకారులు మరింత ఎదగాలని కోరారు క్రీడాకారులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. నైపుణ్యత ఉండి క్రీడలకు దూరమైన వారు ఎవరైనా సంప్రదిస్తే వారికి కావలసిన సౌకర్యాలు పూర్తిస్థాయిలో సమకూరుస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి అకాడమీ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జ్వాలా గుత్తా తల్లి ఎల్లన్ గుత్తా తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# బుగ్గారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




షాబాద్. మండల కేంద్రంలో బుగ్గారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలో రక్తపరీక్షలు, బీపీ, థైరాయిడ్ .షుగర్ పరీక్షలు. వంటి అనేక సేవలు ఉచితంగా నిర్వహించడం జరిగింది స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ . అనురాగ్ రెడ్డి.ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. శిబిరం విజయవంతమై, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆసుపత్రి ప్రణాళికలు వేస్తోంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ ఆస్పత్రి సిబ్బంది. సురేష్ .కిరణ్ పర్ యాజ్ .సాయి. చైతన్య .ప్రవీణ్. షాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి కాంత్ రెడ్డి. ఎస్సై నవీన్ రెడ్డి. మరియు గ్రామస్తులు . బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజేందర్ గౌడ్ .కాంగ్రెస్ పార్టీ నాయకుడు తమ్మలి .రవీందర్ కమ్మరి. శ్రీనివాస్ .నవీన్ కుమార్ .రామచందర్. రాజేందర్ .రాములు. తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు లోబడి సర్వే నిర్వహించాలి

**– బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర**



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 03) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే సర్వేను నిబంధనలకు లోబడి నిర్వహిస్తామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. ఆదివారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమం సమీక్ష కార్యక్రమంలో భాగంగా బీజేఎంసీ హిమాయత్‌సాగర్‌లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా సూపర్‌వైజర్ అధికారులు, ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా డోర్ స్టిక్కరింగ్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అంశాలపై చర్చించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. సర్వే నిమిత్తం వెళ్లినప్పుడు ఇంటి యజమానిని పూర్తి వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే పొందుపరచాలని సూచించారు. తప్పులు లేకుండా నింపాలని, సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సామాచారాన్ని క్రోడీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, మేనేజర్ మంజులత, టీఎంసీ శ్రీలత, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ రైల్వే వంతెన కోసం
# బిఆర్ఎస్ నాయకుల నిరసన కార్యక్రమాలు విడ్డూరం

### ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 03):పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఘట్‌కేసర్ రైల్వే వంతెన పనులను చేపట్టడంలో వహించిన నిర్లక్ష్యం కారణంగానే నేటికీ బాలాజీనగర్, కొండాపూర్, భోగారం వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని నిరసన చేపడుతున్న బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు ముందుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఆదివారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడి బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. నిధులు మంజూరు చేయకుండా కాంట్రాక్టర్‌కు బకాయి బిల్లులు చెల్లించకుండా పనులు అర్ధాంతరంగా ఆగేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడ్చల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచిన మల్లారెడ్డి మంత్రిగా పనిచేసినప్పటికీ ఇక్కడి బ్రిడ్జికి మోక్షం



కలగలేదని, ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు వాత పెడతారని గ్రహించిన మల్లారెడ్డి ఆరు నెలల ముందు హడావిడిగా పనులను చేయించి అర్ధాంతరంగా వదిలేశారని గుర్తు చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని నాటి అధికార పార్టీ బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొడుతూ నిరసన కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు.

ఎన్నికల ప్రచారంలో రైల్వే వంతెన నిర్మాణం పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికేమేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అనేకమార్లు సంబంధిత మంత్రి, అధికారులు, కాంట్రాక్టర్‌తో సమావేశమై నిర్మాణ పనులు పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. మరో నాలుగు మాసాల్లో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తవుతాయని ముత్యాల్ యాదవ్ తెలిపారు.

# కొర్రెములలో ఘనంగా సదర్ సమ్మేళన వేడుకలు

● ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు




ముఖ్య అతిథులను సత్కరిస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 03) : పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల గ్రామంలో దీపావళి పండుగను పురస్కరించుకుని సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. యాదవులు తమ పాడిపశువులకు, దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకారం సంఘం డైరెక్టర్ గోపు బాలరాజ్ యాదవ్ ఆధ్వ ర్యంలో ఆదివారం గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సదర్ వేడుకల్లో భాగంగా యాదవులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి, ఆలయంలో పూజల అనంతరం వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని దున్నపోతులను సత్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు యాదవ్ కులస్థుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. యాదవుల చరిత్ర వారి స్వచ్ఛత గురించి కొనియాడారు. అనంతరం నిర్వహించిన దున్నపోతుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహకులు ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, నాయకులు మారం లక్ష్మారెడ్డి, పులకంటి భాస్కర్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, యాదవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తెలంగాణ హాస్పిటల్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్
## ఆధ్వర్యంలో డాక్టర్ టి. రఘునాథ స్వామికి ఘన సన్మానం







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 03): తెలంగాణ హాస్పిటల్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి. రఘునాథ స్వామి కి ఘన సన్మానం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని నోవోటెల్‌లో తెలంగాణ హాస్పిటల్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్: రవీంద్ర నాయక్ సమక్షంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామిని సన్మానించారు. జిల్లాలో ప్రజారోగ్య రంగంలో డాక్టర్: రఘునాథ స్వామి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఆయన ఆరోగ్య సంరక్షణ, మెరుగైన వైద్య సేవల అందుబాటు, వైద్య సౌకర్యాలు ప్రజలకు చేరేలా చేసిన కృషి అభినందనీయమైంది. సమూహిక ఆరోగ్య భద్రతకు సంబంధించిన అనేక నివారణ చర్యలు, ఆరోగ్య కార్యక్రమాలలో ఆయన నిబద్ధత చూపారు. సన్మానంలో భాగంగా డాక్టర్ టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ..... ప్రజలకు మెడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వైద్య సేవలు అందించే దిశగా సహకరించిన ప్రతి అధికారికి, సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలిపారు.

# చీర్యాల లక్ష్మీ నృసింహ్మ స్వామిని దర్శించుకున్న... నవీన్ విట్టల్ దంపతులు

కీసర,మేజర్ న్యూస్ (నవంబర్ 03):కార్తీక మాసం మొదటి ఆదివారం సందర్భంగా శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ్మ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాల తో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ హరిలు పాల్గొన్నారు.



# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి



మహేష్ గౌడ్‌ను సన్మానిస్తున్న సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): హైదరాబాద్‌లోని తన నివాసంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీ యలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. కష్ట పడిన కార్యకర్తలుకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందని వికారాబాద్ జిల్లా రాజకీయలపై తనకు పూర్తి అవగాహనా ఉన్నట్టు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ సహకారంతో జిల్లా పూర్తి అభివృద్ధి చెందుతుంద అని దీమా వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారి వెంట సోషల్ మీడియా అసెంబ్లీ ఇంచార్జ్, యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ ఉన్నారు.

# రైతుకుటుంబాలను అండంగా ఉంటాం

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 03): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్నరైతులు ఎవరైనా మరణించిన వారికుటుంబాలను పిఏసిఎస్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. అదివారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్ తెలుగు పెద్ద నరసింహులు గుండెపోటుతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి పిఏసిఎస్ నుండి 9 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలోసీఈవో బక్కరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్‌ను కలిసిన మాజీ సర్పంచ్



తిరుపతిరెడ్డిని కలిసిన మాజీ సర్పంచ్ మహిపాల్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబరు 3): సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డిని బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మహంతీపూర్ మాజీ సర్పంచ్ మహిపాల్ కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# కేటీఆర్ పాదయాత్ర పహాడీ షరీఫ్ నుంచి ప్రారంభించాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 03):అధికారం లో వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచాక పాలన కు చరమ గీతం పాడాలనీ కేటీఆర్ ప్రజల తరుపున, ప్రజల గొంతుగా చేయబోయే పాదయాత్రకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని,పాదయాత్ర ను దక్షిణ రాష్ట్రలలో ప్రాఖ్యతి గాంచిన పహాడిషరీఫ్ లోని బాబా షర్ఫుద్దీన్ దర్గా నుంచి ప్రారంభించలని మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ కోరారు. ఆదివారం ఎర్రకుంట లోని బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో మాట్లాడుతూ.. మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏ

## మైనార్టీల సంపూర్ణ మద్దతు కేటీఆర్‌కు ఉంటుంది : షర్ఫుద్దీన్ హమీద్

ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. హైడ్రా పేరిట అమాయక ప్రజలపై బుల్డోజర్ లు పంపి వారి బతుకులను రోడ్డు పాలు చేసిందని అన్నారు. మూసి ప్రక్షాళన పేరిట లక్షల కోట్లు దోసి ఢిల్లీకి కప్పం కట్టేందుకు రేవంత్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు,విద్యార్థులు, వృద్ధులు,ఉద్యోగస్తులు ఎవరు కూడా సంతోషంగా లేరని,నగరంలో శాంతి భద్రతలు క్షిణించాయని దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని,తెలంగలో హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టి ఉంది మత కల్లోలలు సృష్టించి లబ్ది పొందటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.బిఆర్ఎస్ పాలనలో శాంతి భద్రతలు అదుపులో ఉండేవని గుర్తు చేశారు. ఇలాంట పరిస్థితుల్లో పాదయాత్ర చేసి ప్రజల తరుపున ప్రభుత్వంపై పోరాడాలని కేటీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులతో తాను కూడా కేటీఆర్ పాదయాత్రలో పాల్గొంటానని వెల్లడించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 03):నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జెల్ పల్లి మున్సిపల్ పరిధి ఆర్ఆర్ మసాలా 11 కేవీ క్రీడల్లో మరమ్మత్తుల సందర్భంగా విద్యుత్ లైన్ల దగ్గర చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుందని, దాని కారణంగా యూసుఫ్ కాలనీ ఆర్ఆర్ మసాలా మెయిన్ రోడ్డు బుగ్గ ట్రాన్స్ఫార్మర్ పరిధి వరకు సరఫరా నిలిపివేయబడుతుందని ఏ సత్యనారాయణ తెలిపారు. విద్యుత్ అంతరాయం కారణంగా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరమార్శించిన బిజేపి నాయకులు



తలకొండ పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 03) : మండల పరిదిలోని పడకల్ గ్రామానికి చెందిన బయ్యా పోచమ్మ మృతి చెందడం జరిగింది. పోచమ్మ మృతి విషయం తెలుసుకొన్న మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి తన ప్రగాఢ సానుభూని తెలియజేస్తు, ఆచారి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో పడకల్ బీజేపీ పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కార్యకర్తలు అందరు కలిపి తమవంతు సహాయంగా 3వేల 400ల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పడకల్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 03):వృద్ధుడు అదృశ్యమైన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ గురువారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. గుంటూరు జిల్లాకు చెందిన మాధవరపు శ్రీనివాసరావు మూడు నెలల క్రితం తన తల్లి గోవిందమ్మ తో కలిసి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లికి వచ్చి నివాసం ఉంటున్నాడు.అతని పెదనాన్న మాధవరపు నాగదాసు (77) హౌస్ హోల్డర్, తన స్వస్థలం గుంటూరు. ఈ నెల 2న శ్రీనివాస రావు అతని పెదనాన్న నాగదాసును మామిడిపల్లి గ్రామానికి తీసుకువచ్చాడు. అదే రోజు శ్రీనివాసరావు డ్యూటీ కి వెళ్లి, సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూడగా, అతని పెదనాన్న ఇంట్లో కనిపించలేదు. దీంతో అతని తల్లిని విచారించగా, ఉదయం 10:30 గంటలకు అతని పెదనాన్న కిరాణా షాపుకు వెళ్తున్నానని చెప్పి బయటకి వెళ్లాడని చెప్పింది. కానీ అతని పెదనాన్న ఇంటికి తిరిగి రాలేదు. తన పెదనాన్న గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. తన పెదనాన్న ఆచూకీ విషయమై మాధవరం శ్రీనివాసరావు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం

★ పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు నూతనగంటి సదానందం



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 03) : కులగణనతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు నూతనగంటి సదానందం అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 6 నుండి చేపట్టే బీసీ కులగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సర్వేకు వచ్చే ప్రతి అధికారికి క్లుప్తంగా వివరాలు తెలపాలని సూచించారు. సర్వే ఆధారంగా బీసీలోని అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రాజశేఖర్, ఉపాధ్యక్షులు గుండ్లపల్లి మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతనగంటి శేఖర్, నాయకులు నూతనగంటి పురుషోత్తం, కోటయ్య, పొదిలి వెంకటేష్, పోలేపల్లి నరేష్, కుమార్, మహేష్, మహేందర్, లక్ష్మణ్, అండాలు, పద్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చరిత్రలో కుల గణన ఒక సువర్ణ అధ్యాయం

★ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దుల బాలయ్య యాదవ్



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 03) : రాష్ట్ర చరిత్రలో కుల గణన ఒక సువర్ణ అధ్యయనం అవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దుల బాలయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ... తెలంగాణలో ఆర్థిక, సామాజిక, అసమానతలు తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తలపెట్టిన కులగణన సర్వేకు కాంగ్రెస్ శ్రేణులు పూర్తిగా అధికార యంత్రాగానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న కులగణన సర్వే 30 నాటికి పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తామని బాలయ్య యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి ఫలాలు పేద వర్గాలకు అందేలా రాజ్యాంగం ప్రసాదించిన సమాన హక్కులు బడుగు బలహీన వర్గాలకు అందేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కుల గణనతో బీసీలకు అన్ని అంశాలలో అవకాశాలు పెరుగుతాయని సమన్యాయం జరుగుతుందన్నారు. కులగణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వేతో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చని అన్నారు. కులగణన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ఈ కులగణన కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడపకు చేరవేయాలని అధికారులకు సహకరించాలని కోరారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-తంగడపల్లి మాజీ సర్పంచ్ అనూషసత్తయ్యగౌడ్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 3) ःఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తంగడపల్లి మాజీ సర్పంచ్ అనూషసత్తయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో వివిధ రోగాల నుంచి బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఉచిత వైద్య శిబిరం పేదల ఆరోగ్యం పరిరక్షణకు దోహదపడుతాయన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు స్వైర విహారం చేయడంతో డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో రోగాన్ని గుర్తించి వైద్యం చేసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సత్యసేవ సమితి సభ్యులు, గ్రామస్థులు, వైద్యులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**-చేవెళ్ల ఏడీఈ కె.రాజేష్‌బాబు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 3) ःవిద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని చేవెళ్ల ఏడీఈ కె.రాజేష్‌బాబు అన్నారు. చేవెళ్లలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యుత్ సరఫరాలో ఏమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్ సంస్థకు వినియోగదారుడే ఆధారమన్నారు. విద్యుత్ వినియోగదారుడికి మెరుగైన సేవలందించినప్పుడే సంతృప్తి చెందుతాడని తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ఏఈ రాజేందర్, శంషాబాద్ ఏఈ కోటేశ్వర్‌రావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సదర్ సమ్మేళనంను రాష్ట్ర పండుగగా గుర్తించడంతో హర్షం



**-యువనాయకులు గణపురం తరుణ్**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 3) ःదీపావళి సందర్భంగా నిర్వహించే సదర్ సమ్మేళనంను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని కాంగ్రెస్ యువనాయకులు గణపురం తరుణ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 70ఏళ్ల చరిత్ర కలిగిన సదర్ సమ్మేళన్‌ను ఆత్మగౌరవాన్ని చాటిచెప్పుతుందన్నారు. దున్నపోతులను అలంకరించి ఆడుతూ పాడుతూ సదర్ సమ్మేళనం నిర్వహించడం తెలంగాణలో సంప్రదాయంగా వస్తుందన్నారు. సదర్ సమ్మేళన్ తెలంగాణ పండుగగా గుర్తించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఏడాది నుండి యాదవులంతా గ్రామాల్లో సదర్ నిర్వహించాలని, గొల్లకురమ, యాదవులంతా రాజకీయంగా, ఆర్థికంగా ముందుకు సాగాలన్నారు.

## నేటి నుండి సహకార సంఘంలో వరిధాన్యం కోనుగోలు

కందుకూరు,మేజర్‌న్యూస్ ( నవంబర్ 03): కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో వానాకాంలో పండిన వరిధాన్యం కొనుగోలు చేయనున్నట్లు సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరి రెడ్డి ఓ ప్రకటనలో తె లిపారు. సోమవారం సహకార సఘం ఆవరణలో ఉదయం 11:30 గంటలకు సొసైటి చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320/, కామన్ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2300 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సన్నరకాలకు క్వింటాలకు 500 బోనస్‌తో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వంద వారాల జ్ఞానమాల విజయవంతం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ మండల పరిధిలోని అనుమగల్ హయత్ నగర్ ఓల్డ్ నేషనల్ హైవే పక్కన ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో వంద ఆదివారాలు పూలమాల విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, రాష్ట్ర జ్ఞాన ప్రచార సభ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల బాబు ముఖ్య అతిథులుగా, రాష్ట్ర నాయకులు క్రాంతి, రాష్ట్ర టీయూఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందాల బల్దేవా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు దిండు ప్రవీణ్ గౌడ్, అంబేద్కర్ విగ్రహ దాత బోడ నరసింహ, ప్రధాన కార్యదర్శి జయ ఈశ్వర్, గంగని లక్ష్మయ్య, బోడ యాదయ్య, పుడీల నరసింహ,గంగని శ్రీనివాస్, గంగని రాము, కోటపాక రమేష్, గుడేటి లింగస్వామి, పెద్ద ఎత్తున అభ్యుదయ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి చేయూత





హయత్ నగర్, మేజర్ న్యూస్ః పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూ తనం దించింది. ఆదివారం నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో చింతకుంట వెంకటేశ్వర్లు- ఆది లక్ష్మి కుమార్తె కీర్తి వివాహానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పుస్తె, మెట్టెలు, చీర, గాజులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆడపిల్లల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక మందికి పుస్తె మట్టలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల రజినీకాంత్, లోకేశ్, హర్షవర్ధన్, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం మార్నింగ్ వాక్ లో భాగంగా శ్రీనివాస కాలనీలో పర్యటించి, కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోని పలు విధుల్లో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని తెలపడంతో కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులతో సమీక్షించి, వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మాణిక్ రెడ్డి, ధర్మారెడ్డి, కృష్ణ, వెంకట్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ఏర్పాటుకు శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ వారు ముందుకు రావడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. అదేవిధంగా మారుతున్న జీవన విధానంతో మన లైఫ్ స్టయిల్ లో మానసిక ఒత్తిడితో అనేక మంది మానసిక రుగ్మతలకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో శారీరక ధృఎఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని కార్పొరేటర్



నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి : టి.చిరంజీవులు మాజీ ఐఎఎస్ అధికారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బీసీ లు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ కన్వీనర్, మాజీ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం మిర్యాలగూడలో జరుగుతున్న బీసీ గర్జన కుఎల్ బీ నగర్ నుంచి పలువురు బీసీ నేతలు బయలుదేరి వెల్లారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు చిరంజీవులు, పలువురు బీసీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ కన్వీనర్ టీ చిరంజీవులు మాట్లాడుతూ బీసీ లను ఇన్ని రోజులు రాజకీయ పార్టీలు వోట్ బ్యాంకుగా వాడుకుని అభివృఎద్ధి, సంక్షేమం గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లు సంక్షేమ పథకాలకోసం పోరాటాలకు. ముగింపు పలికాలని కోరారు.రాజకీయ చైతన్యం భూమిక గా రాజ్యాధికారం సాధించేంత వరకు పోరాటం చేయాలని కోరారు.బీసీ డాక్టర్ల ఫోరమ్ కన్వీనర్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ బీసీ గర్జన బీసీ లకు ఆత్మ గౌరవ బాటలు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ కేవి గౌడ్, జాతీయ స్పోక్స్ పర్సన్ వేముల కొండల్ గౌడ్,ఉపాధ్యక్షులు చెన్న శ్రీకాంత్ ,బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీ జె ఎసి చైర్మన్ అవ్వారు వేణు కుమార్ ,రంగారెడ్డిడీసీసీ స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్ ,మేరు సేవా సంఘం అధ్యక్షుడు అశోక్ ,మేరు బీసీ రిజర్వేషన్ల పోరాటసమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## భరత్ నగర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ చౌరస్తా వద్ద శనివారం సాయంత్రం 'సదర్ ఉత్సవాలు' ఘనంగా జరిగాయి. స్థానిక యాదవులు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవం పురస్కరిం చుకుని తమ ఇళ్ళవద్ద దున్నలను అందంగా ముస్తాబు చేసి, పూజ నిర్వహించి భరత్ నగర్ చౌరస్తాకు తీసుకుని వచ్చారు. ఈ సందర్భం గా స్థానిక యాదవ్ సోదరులు దున్నపోతుల తో నిర్వహించిన విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ హాజరై,తోటి యాదవ్ సోదరులకు దీపావళి, సదర్ ఉత్సవ శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, వెంకటేష్, ఫారుక్, నరసింహ, ముక్తార్, షకీల్, మల్లేష్, జగదీష్, సలీం, దశరథ్ రెడ్డి, శివాజీ, ఫైజల్, అజయ్, నాని,పద్మ, సురేష్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## 117 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ..

### ఘనంగా నిర్వహించిన ఇసమియా బజార్ ఆర్య వైశ్య సంఘం



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : కార్తీక మాసం సందర్భంగా కోఠి ఇసామియా బజార్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక శ్రీ రామసహిత సత్యనారాయణస్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛణల మధ్య సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో 117 జంటలు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం , మన సంస్కృఎతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేసేందుకు ప్రతి ఏటా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమిరిశెట్టి అనిల్ కుమార్ తెలిపారు.

## అర్ధవార్షిక ఆర్థిక ఫలితాలను ప్రకటించిన జీ మీడియా కార్పోరేషన్ లిమిటెడ్

ZEEMEDIA

హైదరాబాద్, మేజర్ న్యూస్: జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్ ( జీ మీడియా), భారతదేశం లో అతిపెద్ద వార్తా నెట్వర్క్లలో ఒకటైన జీ మీడియా ,2024 సెప్టెంబర్ 30న ముగిసిన అర్ధవర్షిక కాలానికి తన ఆర్థిక ఫలితాలను ఆమోదించింది. హెచ్1 ఎఫ్వై25లో జీ మీడియా మొత్తం ఆదాయం రూ.3066.6 మిలియన్లుగా నమోదైంది. ఈబిఐటీడిఏ -166.6 మిలియన్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే నష్టాల్లో తగ్గుదల కనిపిస్తోంది, ఇంతకుముందు హెచ్1 ఎఫ్వై 24లో ఈ నష్టం -399.6 మిలియన్లుగా ఉంది.జీ న్యూస్, సంస్థ యొక్క ప్రముఖ హిందీ వార్తా చానల్, భారతదేశంలో నాలుగవ స్థానంలో నిలిచి 58 మిలియన్ల వీక్షకుల పరిధిని సాధించింది. అదే విధంగా జీ బిజినెస్ 77.4% మార్కెట్ వాటాతో హిందీ బిజినెస్ వార్తల విభాగం లో ముందంజలో ఉంది. కంపెనీ డిజిటల్ విభాగం 11 భాషల్లో 18 బ్రాండ్లతో క్యూ2 ఎఫ్ వై 25లో 1.9 బిలియన్ల పేజీ వ్యూస్ 214 మిలియన్ల మాసిక యాక్టివ్ యూజర్లను సంపాదించింది. సంస్థ, షేర్హోల్డర్ల ఆమోదంతో, రూ.200 కోట్లు సమీకరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ నిధి సేకరణలో భాగంగా 13,33,33,333 సంపూర్ణ పూనియత కన్వర్టిబుల్ వారెంట్లను జారీ చేయనుంది .మరింతగా, జీ మీడియా యొక్క అనుబంధ సంస్థ అయిన జీ ఆకాష్ న్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లుట్ డిజిమేట్ ప్రైవేట్ లిమిటెడ్లో పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. డిసెంబర్ 31 లోపు ఈ పెట్టుబడి పూర్తి కావచ్చని భావిస్తున్నారు.

# రైతులు ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకోవాలి

**● పరిగి ఎమ్మెల్యే టి. రాంమోహన్‌రెడ్డి**

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 03)ః రైతులు సాగు చేసిన వరి ధాన్యాలను మద్దతు ధరతో విక్రయించుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్రెడ్డి తెలిపారు. ఆదివారం దోమ మండల కేంద్రంలో డిసీఎమ్మెఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి రైతు తాను పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ ధర రూ.2320, బి గ్రేడ్ ధర రూ.2300 మద్దతు ధరను కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటిలో భాగంగా సన్నవడ్లకు రూ.500 బోనస్ కూడా కల్పిస్తుందని, సన్నరకం వడ్ల విక్రయించిన రైతులకు బోనస్ వర్తిస్తుందని తెలిపారు. పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు రైతు రుణమాఫీ రూ.260 కోట్లు జరిగిందని, రుణమాఫీ అందని రైతులు కూడా తమ తమ ధరఖాస్తులను వ్యవసాయ అధికారులకు ఇవ్వాలని చెప్పారు. వారికి సైతం రుణమాఫీ వర్తించేలా తాము ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రసిడెంట్ శాంతుకుమార్, యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి , గ్రంథాల సంస్థ మాజీ డైరెక్టర్ యాదయ్యగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ యాదవరెడ్డి, మాజీ సర్పంచులు బాస్ పల్లి అనంతయ్య, కోళ్ల సురేశ్, నాయకులు రాఘువేందర్రెడ్డి, రాములు నాయక్,రాకొండ,అంతిరెడ్డి, శివకుమార్రెడ్డి, రమేశ్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



గౌడ్,మల్లారెడ్డి, ప్రభాకర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్తీక మాసం సందర్భంగా నిర్వహిస్తున్న నాటకోత్సవాలలో భాగంగా శ్రీ వినాయక సురభి నాట్యమండలి వారు ఈరోజు "మాయాబజార్" నాటకాన్ని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి చైర్మన్ నాగలింగం శర్మ మరియు కార్యనిర్వహణ అధికారి కట్ట సుధాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గట్టు రాజన్న దేవాలయ సూపరింటెండెంట్ కూడా పాల్గొన్నారు....

కీసర,మేజర్ న్యూస్:

# సురంగల్‌లో సదర్ సంబరాలు...

**ఆకట్టుకున్న యాదవుల నృత్యాలు**
**దున్నపోతుల విన్యాసాలు**






మొయినాబాద్ మేజర్ న్యూస్ : సురంగల్ గ్రామంలో సదర్ ఉత్సవా సంబరాలు అంబరాన్నంటాయి మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో శనివారం రాత్రి గ్రామంలోని యాదవులు యాదవ సంఘం నాయకులు సదర్ ఉత్సవాలు నిర్వహించారు రంగులతో పూలమాలలతో దున్నపోతులను అలంకరించి దున్నపోతులపై ఎక్కి నృత్యాలు చేస్తూ దున్నపోతులతో విన్యాసాలు చేయించారు ఈ విన్యాసాలను చూసేందుకు గ్రామంలోని ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని తిలకించారు మొయినాబాద్ మండలం లో ఏ గ్రామంలో జరగని ఈ సదరు ఉత్సవాలు గ్రామంలో జరుపుకోవాలని ఆనందంగా ఉందని యాదవ సంఘం నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలోయాదవ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కర్రే గొల్ల యాదగిరి యాదవ్,యాదవ సంఘం నాయకులు సోమ సుందరయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, దుర్గం నరసింహ యాదవ్, సోమ జ్ఞానేశ్వర్ యాదవ్,, సోమ జంగయ్య యాదవ్, దుర్గం దుర్గం అంజి యాదవ్,సోమ శ్రీశైలం యాదవ్, దుర్గం బిక్షపతి యాదవ్,జే రవి యాదవ్, సోమరాజు యాదవ్, పోతుల రాజు యాదవ్, మార్ల విజయ్ కుమార్ యాదవ్,జే రాజేష్ యాదవ్,దుర్గం మల్లేష్ యాదవ్,సోమ మలేషియాదవ్,, దుర్గం మల్లేష్ యాదవ్,సోమ కృష్ణా యాదవ్, సోమా రమేష్ యాదవ్, సోమ మహేందర్ యాదవ్,సోమ అంజి యాదవ్, జె మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.




# సిని ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయికి శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 03)ః హిందూ దార్మిక దేవాలయాల ఆర్ట్ డిజైనింగ్ నిర్మాణ భాద్యతలు అద్భుతంగా తీర్చిదిద్దదడంలో ఆనంద్ సాయి సిద్ధహస్తులుగా గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక వర్గంలో బోర్డు సభ్యులుగా నియమితులు అవ్వడంతో ఆదివారం మణికొండ మున్సిపల్ కౌన్సిల ర్ రామాక్రిష్ణారెడ్డి కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనంద్‌సాయి యాదగిరిగుట్ట పునర్నిర్మాణంతో పాటు అనేక అద్భుత కట్టడాలలో తన పాత్ర పోషించడం చాలా సంతోషం అన్నారు. ఇంకా ఎన్నొ విజయాలు సాధిస్తూ జీవితంలో ముందుకు సాగాలని ఆయన కొరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, గంగాధర్ కుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్‌గా అవినాష్



ఉత్తమ కోర్టు కానిస్టేబుల్‌గా ఎంపికైన అవినాష్ కుమార్‌కు ప్రశంస పత్రం అందజేస్తున్న సిపి మహంతీ

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 03) :
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కోర్టు కానిసస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అవినాష్ కుమార్ 2024 సంవత్సరముకు గాను ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్లో శనివారం జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నాడు. 2011 బ్యాచ్‌కి చెందిన అవినాష్ గత మూడు ఏళ్లుగా తలకొండపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు. పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన రెండు హత్యకేసులో, ఒకటి వరకట్నం హత్య కేసులో నిందితులకి జీవితకాల శిక్ష పడేలా తన వంతు కృషిచేసిన అవినాష్ కుమార్ సేవలను గుర్తించి ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్‌గా ఎంపిక చేసి ప్రశంస పత్రం అందించారు. ఈ సంవత్సరము గాను సైబరాబాద్ కమిషనరేట్‌లో తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన కేసులలో నిందితులకు శిక్ష పడే విషయంలో తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ప్రథమ స్థానంలో ఉన్నది అని తలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ శ్రీకాంత్ తెలిపారు. 2024వ సంవత్సరానికి ఉత్తమ కోర్టు కానిస్టేబుల్‌గా ఎంపికైన అవినాష్ కుమార్‌ను తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్, తోటి సహోద్యోగులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# కాలనీల కలల సౌదం కమ్యూనిటీ హాల్స్

**● మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ ● శ్రీ సాయి మహదేవ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం**

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 03)ః కాలనీల కలల సౌదం కమ్యూనిటీ హాల్స్ అని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ స్పష్టం చేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ శ్రీ సాయిమహదేవ్ నగర్ కాలనీలో కొ-అప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ఆదివారం స్థానిక మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్ బైటింటి శార దా ఈశ్వర్ రెడ్డి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... కార్పొరేషన్ లో ఎక్కడ లేని విధంగా కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుమారు 33 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మించడం అభినందనీయమని ప్రసంశించారు. ఈ కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం కొ-ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్రెడ్డి తండ్రి చిలుముల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం సుమారు 15 లక్షలు ఆర్థిక సహాయం చేసి ముందుకురావడంతో కాలని సంక్షేమ సంఘం వారి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్పొ రేటర్లు, కొ-ఆప్షన్ సభ్యులు. బిజేపీ నాయకులు ఎనుగు సుదర్శన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, దర్గ దయాకర్ రెడ్డి, కాలనీ నాయకులు



కెవి.గౌడ్, అధ్యక్షుడు శాంతకుమార్. ప్రధాన కార్యదర్శి రాపోలు గమేష్ రెడ్డి. ఉపాధ్యక్షుడు దుర్గి పుండరీకం, కోట్ల ఆంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

